సాక్షి 24|7
తూర్పుగోదావరి
బుధవారం 4-4-2018

## ముగ్గురికి డాక్టరేట్లు



బి.వేంకటేశ్వరరావు



ఆర్.రాంబాబు



భారతీ శివాజీరావు

బాలాజీచెరువు: ఏ టూ ఫేజ్ కాపీరైట్ ప్రొటెక్షన్ స్కీమ్ ఫర్ కలర్ ఇమేజెస్ యూజింగ్ సీక్రెట్ షేరింగ్ అండ్ డిస్క్రీ వేవ్‌లెట్ ట్రాన్స్‌ఫార్మ్ అంశంపై సిద్ధాంత వ్యాసం రచించిన హైద రాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ సీఎస్ఈ ప్రొఫెసర్ బి.వేంకటేశ్వరరావుకు డాక్ట రేట్ ప్రకటించారు. ఈయన సిద్ధాంత వ్యాసం దుబాయ్‌లోని కింగ్ ఖాలిద్ వర్సిటీ సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ సురేష్‌బాబు, హైదరాబాద్ సుల్తాన్‌పూర్ సీఎస్ఈ విభాగాధిపతి టి.వేణుగోపాల్ పర్యవేక్షణలో సమర్పించారు. మహారాష్ట్రలో సిర్పూర్ ఆర్‌సీ పటేల్ ఇన్ స్టిట్యూట్ ఫార్మాస్యూటికల్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న భారతీ శివాజీరావు ప్రిపరేషన్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫ్ మైక్రోపార్టిక్యులేట్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ అంశంపై సిద్ధాంత వ్యాసం రచించారు. ఈమె తన వ్యాసం ఆర్‌సీపటేల్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ డాక్టర్ హితేంద్ర,మహాజన్, డాక్టర్ సంజయ్ జావెరిలాల్ పర్యవేక్షణలో సమర్పించారు. గైట్ కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి ఆర్.రాంబాబు కంప్యూటేషనల్ స్టడీస్ ఆన్ హైరారికల్ క్లస్టరింగ్ ఆల్గోరిథమ్ టు యాసస్ సిమిలారిటీస్ అండ్ మల్టీవేరియేట్ రిగ్రషన్‌అనాలిసిస్ ఆఫ్ ఇన్సులిన్ లైక్ గ్రోత్ ఫ్యాక్టర్ ఆర్ ఇన్‌హిబిటర్స్ అంశంపై సిద్ధాంత వ్యాసం రచించారు. ఈయన తన వ్యాసం ఏయూ కళాశాల సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ పి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో సమర్పించారు.

## జేఎన్‌టీయూకే కళాశాలకు ఎన్‌ఐఆర్ఎఫ్‌లో 97వ ర్యాంకు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): కళాశాలలో ఉన్న మౌలిక వసతులు, సదుపాయాలు, ప్లేస్‌మెంట్ ప్రగతి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రకటించే నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌ఐఆర్ఎఫ్) జేఎన్‌టీయూ కాకినాడ కళాశాల 97వ ర్యాంకును కైవసం చేసుకుంది. ప్రతి ఏడాది దేశంలో ఉన్న ఇంజినీరింగ్ కళాశాలలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ర్యాంకులు ప్రకటించారు. జేఎన్‌టీయూకే కాకినాడ దేశంలో ఉన్న ఇంజినీరింగ్ కళాశాలలు అన్నింటిలోను 97వ ర్యాంకును సాధించింది.